# నినాదం

నిఖార్సైన జర్నలిజం

శనివారం
3 ఆగస్టు 2024

తెలంగాణ ప్రాంతీయం




### ఖుషి హెూమ్ అనాధ పిల్లల మధ్య

## మనం సంపద రియల్ ఎస్టేట్ ఎండి జన్మదిన వేడుకలు

**ఎండి మట్ట శ్రీనివాసరావు జన్మదిన వేడుకల్లో అనాధ శరణాలయ పిల్లలకు పండ్లు, అల్పాహారం, భోజనం ఏర్పాటు**
**ఆర్భాటాలకు పోకుండా అనాధ పిల్లల మధ్య జన్మదిన వేడుకలు జరుపుకోవడంతో పలువురి అభినందన**



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 2 (నినాదం న్యూస్)**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ సమీపంలోని గౌడల్లి గ్రామ పరిధిలో నిర్వహించబడుతున్న అసోసియేషన్ సైక్రోయన్ ఖుషి హెూమ్ (అనాధ శరణాలయం) లో మధుసూదనాచారి ఆధ్వర్యంలో అనాధ శరణాలయం విద్యార్థుల మధ్య మన సంపద రియల్ ఎస్టేట్ ఎండి మట్ట శ్రీనివాసరావు జన్మదిన వేడుకలు నిర్వహించారు. డబ్బు హెూదా ఉన్న ఈ వ్యక్తి అయినా వారి జన్మదిన వేడుకలను అత్యంత ఖరీదైన హెూటల్లో రెస్టారెంట్లలో నిర్వహించడం ఆనవాయితీగా వస్తున్న ఈ రోజుల్లో అనాధ శరణాలయం చిన్నారుల మధ్య ఆత్మీయత అనురాగాలతో పిల్లలు స్వాగతం పలకి జన్మదిన శుభాకాంక్షలు తెలుపగా రియల్ ఎస్టేట్ ఎండి మట్ట శ్రీనివాసరావు ఆనందానికి అవధులు లేవు. ఈ సందర్భంగా మనం సంపద రియల్ ఎస్టేట్ ఎండి శ్రీనివాసరావు మాట్లాడుతూ అనాధ పిల్లల మధ్య తన జన్మదిన వేడుకలు జరుపుకోవడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని ఇది తన మనసుకు ఎంతో హాయనిస్తుందని ఈ సందర్భంగా శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఖుషి హెూమ్లో చదువుతున్న విద్యార్థుల అభ్యున్నతి కోసం తాను ఎల్లప్పుడూ సహాయ సహకారాలు అందిస్తానని ఈ సందర్భంగా ఎండి భరోసా ఇచ్చారు. మనం సంపద రియల్ ఎస్టేట్ సమస్త భాగస్వాములు, సిబ్బంది కలిసి విద్యార్థుల మధ్య మట్ట శ్రీనివాసరావు తో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకొని ఆనందోత్సాహాల మధ్య జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఖుషి హెూమ్ విద్యార్థులకు సాయంకాలం పండ్లు అల్పాహారం అందించడంతోపాటు రాత్రి వారికి పుష్టికరమైన ఆహారం అందించుటకు ఏర్పాటు చేశారు. అనంతరం ఖుషీ హెూం విద్యార్థులు మాట్లాడుతూ ఎండి శ్రీనివాసరావు జన్మదిన వేడుకలు తమ మధ్య జరుపుకోవడం, ఈరోజు సాయంత్రం రాత్రికి కావాల్సిన బహుజన వసతిని కల్పించడంతో ఎంతో ఆనందంగా ఉండదని వారు శ్రీనివాసరావుకు కృతజ్ఞతలు తెలిపారు. ధనవంతులైన ఇలాంటి వ్యక్తులు తమలాంటి సంస్థలలో వారి జన్మదిన వేడుకలు జరుపుకొని సమస్తకు చేయూతనందిస్తే ఎంతో దోహదపడుతుందని ఈ సందర్భంగా విద్యార్థులు కృతజ్ఞతాపూర్వక అభినందనలు తెలిపారు. శ్రీనివాసరావు నిండు నూరేళ్ళ ఆయురారోగ్యాలు సిరిసంపదలతో తులతూగాలని ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని చిన్నారులు ఆశాభావం వ్యక్తం చేశారు. చివరగా ఎండి శ్రీనివాసరావు మాట్లాడుతూ తన జన్మదిన వేడుకలు సందర్భంగా నాకు వాట్సప్, ఫేస్బుక్, ట్విట్టర్ సోషల్ మీడియా ద్వారా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన బంధుమిత్రులకు, నా శ్రేయోభిలాషులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రమణారావు, యాదగిరి, రాజ్ మొగిలి, రమేష్, మధుసూదనా చారి, రాజేష్, వెంకటరమణ, విశ్వనాథం, మునిరాజు, శ్రీనివాస్ చారి, పృథ్వి శ్రీదేవి, సత్యనారాయణ, రాజేష్, డైరెక్టర్ శ్యాంబాబు, ఖుషి హెూం ఇంచార్జ్ భాస్కర్, వారి మిత్రబృందం పాల్గొన్నారు.



## విష జ్వరాలతో.. మంచం పట్టిన రాయన్న పేట

### వైద్యం కోసం ఎదురుచూస్తున్న గిరిజనులు



**మణుగూరు ఆగస్టు 2( నినాదం న్యూస్) :**
మణుగూరు సబ్ డివిజన్ పరిధిలో అత్యంత మారుమూల గిరిజన ప్రాంతం రాయన్నపేట మారుమూల గిరిజన గ్రామం. ఇక్కడ సుమారు 300 మంది గిరిజనులే జీవనం సాగిస్తూ ఉంటారు. జనసంచారం లేని నివాస ప్రాంతాల్లో దట్టమైన అడవుల మధ్య ఈ నివసించే గిరిజనులు జీవనశైలి అంధకారంగా ఆగమ గోచరంగా ఉంటుంది. వర్షాకాల ప్రారంభమై రెండు నెలలు గడిచిపోతున్న ఈ గ్రామానికి ఏ అధికారి కూడా కన్నెత్తి కూడా చూడని సంఘటన. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు గ్రామం మొత్తం బురదమయమయి ఈగలు దోమలతో బాధపడుతూ గిరిజనలు విష జ్వరాలు సోకి మంచం పట్టారు వీళ్ళ జీవన విధానం అమాయకత్వానికి ఆసరాగా రహదారులు లేవు విద్యుత్ సౌకర్యం లేదు మనిషి నడిచి వెళ్లే రహదారులు కూడా లేవు. ఎక్కడో ఊరికి సమాజానికి దూరంగా విసిరివేయబడ్డ ఈ ఆదివాసి గిరిజన గ్రామం ప్రభుత్వ చిత్ర పటాల్లో -2లో

## మాజీ సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం



**కోరుట్ల, ఆగస్టు 02(నినాదం, న్యూస్) :**
మంత్రి సీతక్కకి కేసీఆర్ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తూ కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో పట్టణంలోని అంబేద్కర్ చౌరస్త వద్ద శుక్రవారం మాజీ సీఎం కేసీఆర్ దిష్టి బొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఆశయాలతో,ఆకాంక్షలతో తల్లి సోనియా గాంధీ ఆశీస్సులతో తెలంగాణ ఏర్పాటు జరిగిందని, కానీ గతంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం అసమర్ధత విధానాల వల్ల రాష్ట్రం వెనక్కి పోయిందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేసిన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రాష్ట్ర పునర్నిర్మాణం బాధ్యత తీసుకుని ఆమోదయోగ్యం అయినా రీతిలో, ఇచ్చిన హామీలను నెరవేరుస్తు రాష్ట్రాన్ని ముందుకు తీసుకు పోతున్న అంశం, ఏక కాలంలో రైతు రుణమాఫీ, స్కిల్ యూనివర్సిటీ శంకుస్థాపన, వేల కోట్ల రూపాయల పెట్టుబడులు రాష్ట్రానికి రావడం, మొదలగు విప్లవాత్మక పనుల వల్ల ప్రజల్లో రేవంత్ రెడ్డి సర్కార్ పాలన పట్ల ఒక మంచి అభిప్రాయం వ్యక్తం అవుతున్న వేళ సీఎం రేవంత్ రెడ్డి గారి పేరు ప్రతిష్టలను దెబ్బ తీయాలనే కుటిల రాజకీయ ప్రయత్నంలో భాగమే సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పట్ల అనుచిత వ్యాఖ్యలు చేశారని తప్పుడు ప్రచారం చేస్తున్నారని అన్నారు.. కాంగ్రెస్ ప్రజా సర్కార్ మహిళలను చిన్న చూపు చూస్తోందని, విలువ ఇవ్వడం లేదని బిఆర్ఎస్ నాయకులు శ్రేణుల నిరసనలు అర్ధరహితం, ఆలోచన రాహిత్యం రాజకీయ కుట్ర అని వారు అన్నారు. నాడు కౌశిక్ రెడ్డి మాజీ గవర్నర్ తమిళ సై మీద చేసిన అనుచిత వాక్యలు, మొన్న అసెంబ్లీలో మంత్రి సీతక్క మీద ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డితో పాటు బీఆర్ఎస్ నాయకులు చేసిన వాక్యలకు పూర్తి బాధ్యత కేసీఆర్, కేటీఆర్ లు తీసుకుని బేషరతుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ పార్టీ వాళ్లకు అధికారం కోల్పోవడంతో పాటుగా ఆలోచన విచక్షణ కోల్పోయి, ప్రజా ప్రభుత్వ రథసారథి రేవంత్ రెడ్డి మీద విషం చిమ్ముతున్నారని ఇది సబబు కాదని, ఎవరి ప్రభుత్వం మహిళా గౌరవం, భద్రత, మహిళా అభివృద్ధి,అభ్యున్నతి కోసం కృషి చేస్తుందని అనేది ప్రజలకు స్పష్టంగా తెలుసని, మహిళలను అడ్డు పెట్టుకుని, బురద చల్లే శిఖండి రాజకీయాలు తగవు అని కాంగ్రెస్ నాయకులు, శ్రేణులు హితవు పలికారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తిరుమల గంగాధర్, కొంతం రాజం, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విష జ్వరాలతో మంచం పట్టిన రాయన్న పేట

(మొదటిపేజీ తరువాయి..)

ఉన్నదో లేదో అని అనుమానం కూడా కలుగుతుంది. రాయన్నపేట గిరిజన గ్రామంలో గత నెల రోజులుగా విష జ్వరాలతో బాధపడుతూ జీవితాన్ని ఆగమ గోచరంగా గడుపుతూ కాలం వెళ్లబుచ్చుతున్నారు. ఈ గ్రామానికి విద్య వైద్యం విద్యుత్ లాంటి మౌలిక సదుపాయాలు అనేవి ఈ గ్రామానికి తెలియవు. అటువంటి అంధకార జీవితాన్ని దట్టమైన అడవులు మధ్య గడుపుతున్న ఈ రాయన్నపేట గిరిజనుల గోడు పట్టించుకునే నాధుడే లేడు. ఇక్కడ నివసించే ఆదివాసి గిరిజనులు పురాతనకాల జీవనాన్ని ఎంచుకొని జంతువులను వేటాడుకుని వాటినే భుజిస్తూ జీవనం సాగిస్తూ ఉంటారు. వీరికి వైద్యశాలలు వైద్యం విద్య విద్యుత్ అనే మౌలిక సదుపాయాల గురించి తెలియవు. ఎప్పుడైనా ఒక్కసారి మణుగూరు పట్టణ ప్రాంతానికి వచ్చిన ఒక గంట సేపు కూడా ఇక్కడ జీవనం గడపలేక మరల అడవి బాటపడుతూ రాయనపేట చేరుకుంటారు. ఇక్కడికి ఏ ప్రభుత్వ అధికారులు గానీ వైద్య ఆరోగ్యశాఖ అధికారులు కానీ ఐటిడిఏ అధికారులు కానీ వెళ్లిన దాఖలాలు లేవు. ఊరికి సమాజానికి దూరంగా బతికే గిరిజనుల బయోడేటా కూడా ప్రభుత్వ రికార్డులు లేదు అంటే అతిశయోక్తి లేదు. పచ్చని చెట్టు ఎత్తైన కొండల మధ్య పక్షుల కిలకిల రాగాలను కోయిల రాగాలను వింటూ నిత్యం జీవనం గడిపే ఈ ఆదివాసి గిరిజనుల జీవన విధానం అత్యంత ఆగమగోచరంగా ఉంటుంది. వీరి భాషా వీరు నడవడిక వీరు కట్టుబట్టలు విచిత్రంగా ఉంటుంది. ఇటువంటి గ్రామం విష జ్వరాల కోరల్లో చిక్కుకొని తలడిల్లిపోతున్నారు. విష జ్వరాలు బారినపడి ఒకరిద్దరు మరణించిన ఆ వివరాలు వెల్లడించేందుకు వెనకాడుతున్నారు. వన దేవతలు వచ్చి తీసుకొని వెళ్ళినట్లు అమాయకంగా సమాధానం చెప్పటం సర్వసభ్య సమాజానికి అవమానకరంగా మారుతుంది. ఈ గ్రామంలో రోగాలు వస్తే సొంత వైద్యం చెట్టు మందులు అడవి మందులతో తగ్గించుకుంటూ అడవి జంతువులు వేటాడుతూ జీవనం సాగిస్తూ ఉంటారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు ఐటిఐ అధికారులు స్పందించి రాయన్నపేటలో ఉన్న గిరిజనులను ఆదుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# సుప్రీం తీర్పు చరిత్రాత్మకం

**- మాదిగ లాయర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మొలుగూరి సదయ్య**



**జమ్మికుంట, ఆగస్టు 2 (నినాదం న్యూస్)**

ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు చరిత్రాత్మకమని, దానిని స్వాగతిస్తున్నామని, మందకృష్ణ మాదిగ పోరాటాలు చిరస్మరణీయం అని మాదిగ లాయర్స్ ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మొలుగూరి సదయ్య అన్నారు. సుప్రీంకోర్టు తీర్పు వెలువడిన తర్వాత శుక్రవారం హుజురాబాద్ కోర్టు బార్ అసోసియేషన్ హాల్ లో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి మాదిగ న్యాయవాదుల సమక్షంలో మిఠాయిలు పంపిణీ చేశారు.గత 30 ఏండ్లుగా మందకృష్ణ చేసిన పోరాటం వృధా కాలేదని చెప్పారు. భారత అత్యున్నత న్యాయస్థానం తమ పోరాటాన్ని గుర్తించి.. న్యాయం చేయాలనే సంకల్పంతో ఎస్సీ వర్గీకరణ పై సంచలనాత్మక తీర్పును వెలువరించిందని పేర్కొన్నారు. మాదిగ న్యాయవాదులుగా తాము గత 15 ఏండ్ల నుండి మందకృష్ణ మాదిగ కు అండగా నిలబడి 'చలో ఢిల్లీ' కార్యక్రమంలో జంతర్ మంతర్ వద్ద మాదిగ న్యాయవాదుల ధర్నాలో పాల్గొన్న సంగతి గుర్తుచేశారు. కార్యక్రమంలో న్యాయవాదులు కన్నం దేవయ్య, అంద శ్రీనివాసరావు, రమేష్ ఎర్రోళ్ల, బారాసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మట్టెల తిరుపతి,బత్తుల తిరుపతి, ప్రభాకర్ మారపల్లి, సుమిత్ర, ములుగురి విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

# వడ్డెర కులస్తులకు అన్ని విధాల అభివృద్ధి చేస్తా

**- ఎంబిసి చైర్మన్ జైపాల్**

**అల్వాల్, ఆగస్టు 2( నినాదం న్యూస్)**

వడ్డెర కులస్తులను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని తెలంగాణ ఎంబిసి చైర్మన్ జేరి పేట జైపాల్ అన్నారు. శుక్రవారం అల్వాల్ లోని పివిఆర్ గార్డెన్ లోతెలంగాణ వడ్డెర సంక్షేమ సంఘం గ్రేటర్ హైదరాబాద్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఎంబీసీ చైర్మన్ జేరి పేట జైపాల్ ను ఘనంగా సత్కరించారు. పివిఆర్ గార్డెన్లో జరిగిన కార్యక్రమంలో వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎత్తరి మారయ్య అధ్యక్షతన గ్రేటర్ హైదరాబాద్ యు మల్లేష్ ఆధ్వర్యంలో వడ్డెర కులముకు హక్కుల పరిరక్షణ కు వడ్డెర కులస్తులు ఏకతాటిపై ఉండాలని ఎంబీసీ చైర్మన్ జైపాల్ అన్నారు. కుల బాంధవులకు అండగా ఉంటానని ఏదైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని వారిని కోరారు. వడ్డెర కులం ను కర్ణాటక రాష్ట్రము మహారాష్ట్ర ఎస్సీ గా గుర్తిస్తారని అదే తెలంగాణలో బీసీ గా గుర్తిస్తారని దానివలన రావలసిన అవకాశాలు రావడం లేదని విచారం వ్యక్తం చేశారు. వడ్డెర కులస్తులను కుల గణాంకముల నిర్వహించి తగిన న్యాయం చేయాలని అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో ఉమ్మడి రాష్ట్రాల మాజీ అధ్యక్షుడు తన్నీరు ధర్మరాజు, దండుగుల వెంకటేష్, కొండయ్య, బిక్షపతి, పి మల్లేష్, లింగం, కృష్ణ, గంగమ్మ, రూప, ఎల్లప్ప పాల్గొన్నారు.



# అదనపు కట్నం కోసం వేధిస్తున్నారని

# అత్తింటి వారిపై ఫిర్యాదు

**కేసు నమోదు చేసిన జమ్మికుంట పోలీసులు...**

**జమ్మికుంట ఆగస్టు 2 (నినాదం న్యూస్)**



అదనపు కట్నం కోసం వేధించిన అత్తింటి వారిపై పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. జమ్మికుంట పట్టణానికి చెందిన కొల్లోజు రమ్యకు హైదరాబాద్ బంజారా హిల్స్ లోని ఇందిరానగర్ కు చెందిన శ్రీనివాసచారి తో 2010 వ సంవత్సరంలో వివాహం జరిగింది.నా తల్లిదండ్రులు జమ్మికుంటలో పెద్దల సమక్షంలో 2 లక్షల రూపాయల నగదు,50 వేల రూపాయలు దీపావళి కానుకగా 10 తులాల బంగారు ఆభరణములు ఇచ్చి సకల లాంఛనాలతో ఇరువురి పెద్ద మనుషుల సమక్షంలో వివాహం జరిపించారు. వీరికి 2013 లో బాబు జన్మించినాడు. తర్వాత భర్త కొల్లోజు శ్రీనివాస చారి, మామ కొల్లోజు ఆంధ్రయ్య అత్త కొల్లోజు సుశీల బావ కొల్లోజు సత్యనారాయణ తోటి కోడలు కొల్లోజు మమత మరిది కొల్లోజు దేవేందర్ మరో తోటి కోడలు కొల్లోజు నిత్య వీరందరూ కలిసి నన్ను అదనపు కట్నం 5 లక్షల రూపాయలు తీసుకురమ్మని శారీరకంగా మానసికంగా వేధించినారు.ఈ విషయం పై 2017, 2023 సంవత్సరంలో పెద్దమనుషుల సమక్షంలో పంచాయతీలు జరిగినవి. కానీ వారిలో ఎలాంటి మార్పు రాలేదని పై వారందరిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ రవి తెలిపారు.

## జంగా రాఘవ రెడ్డి, సుజాత దంపతుల పెళ్లిరోజు

**వరంగల్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 02 (నినాదం న్యూస్)**

తెలంగాణ రాష్ట్ర ఆయిల్ సీడ్ అభివృద్ధి సంస్థ చైర్మన్ జంగా రాఘవరెడ్డి సుజాత దంపతుల పెళ్లిరోజు ఈ సందర్భంగా శ్రీ భద్రకాళి అమ్మవారి ఆలయం లో ప్రత్యేక పూజలో జంగా సుజాత రాఘవరెడ్డి దంపతులు పాల్గొన్నారు. పుణ్య దంపతులకు పలువురు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. భార్యాభర్తల అపురూప బంధానికి ఆదర్శ దాంపత్యానికి నిలువెత్తు రూపం నాడు ఆ సీతారామచంద్రులు అని, నేడు ఈ సుజాత-రాఘవేంద్రులు. సాక్షాత్తు సీతారాముల లాంటి పుణ్య దంపతులు జంగా-సుజాత రాఘవ రెడ్డి కి వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు అని పలువురు పేర్కొన్నారు.




# జీవితంపై విరక్తితో ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్య

**- మృతదేహం దించబోయి ప్రమాదవశాత్తు వ్యక్తికి గాయాలు**

**- జీవితంపై విరక్తితో ఆత్మహత్య చేసుకున్నట్లు అనుమానం...!**

**మునగాల,ఆగస్టు 2 (నినాదం న్యూస్):**



మునగాల మండల పరిధిలోని ముకుందాపురం గ్రామానికి చెందిన దేశగాని వెంకటేశ్వర్లు(80) తాడి చెట్టుపై ఉరివేసుకుని మృతి చెందిన సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది. వివరాల్లోకెళ్తే... ముకుందాపురం గ్రామంలో గౌడ కులానికి చెందిన దేశగాని వెంకటేశ్వర్లు, అతని భార్యతో కలిసి జీవిస్తున్నాడు. ఈ దంపతులకు పిల్లలు లేరు. భార్య మతిస్థిమితం కోల్పోయి ప్రవర్తిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం... ఈ నేపథ్యంలో శుక్రవారం తాటి చెట్టుపై ఉరి తాడుతో దర్శనమిచ్చాడు. ఈ విషయాన్ని గమనించిన స్థానికులు.... మృతదేహాన్ని క్రిందకు దించే ప్రయత్నంలో గ్రామానికి చెందిన కీర్తి నరసయ్య చెట్టుపైకి ఎక్కి ఉరిని తొలగించే ప్రయత్నంలో ఇబ్బందులు పడుతుండంతో..... అతనికి సాయం చేసేందుకు వెంకటేశ్వర్లు సమీప బంధువు నాగార్జున మృతి చెందిన వ్యక్తి ని కిందికి దింపేందుగు తాటి చెట్టు ఎక్కుతున్న క్రమంలో ప్రమాదవశాత్తు అనుకోకుండా పైనుంచి మృతదేహం నాగార్జున మీద పడడంతో నాగార్జునకు తీవ్ర గాయాలయ్యాయి. హుటాహుటిన నాగార్జునను హాస్పిటల్కి తరలించారు. అతని ఆరోగ్య సమాచారం తెలియాల్సి ఉంది. అలాగే దేశగాని వెంకటేశ్వర్లు ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది. ఈ మేరకు పోలీసులు సంఘటనా స్థలాన్ని సందర్శించి, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సమీప ప్రభుత్వ హాస్పిటల్ కి పంపించి, కేసును నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# మాజీ సర్పంచుల ముందస్తు అరెస్టు

**పోలీసులు ముందస్తుగా అదుపులోకి తీసుకున్న మాజీ సర్పంచులు**



**కోరుట్ల, ఆగస్టు 02(నినాదం, న్యూస్) :**

తాజా మాజీ సర్పంచులకు రావలసిన పెండింగ్ బిల్లులకు పై శుక్రవారం అసెంబ్లీ వద్ద ధర్నా చేయడానికి రాష్ట్ర సర్పంచుల సంఘం పిలుపుమేరకు గురువారం రాత్రి కోరుట్ల మండలంలోని తాజా మాజీ సర్పంచులను పోలీసులు ముందస్తుగా అదుపులోకి తీసుకోని కోరుట్ల పోలీస్ స్టేషన్ కు తరలించారు. ప్రజాస్వామ్య బద్ధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తమ సమస్యను వివరించుకోదానికి తలపెట్టిన కార్యక్రమాన్ని అడ్డుకోవడానికి తమను అరెస్టు చేయడం సరి అయింది కాదని సర్పంచులు పోలీసుల తీరుపై నిరసన తెలిపారు. అరెస్ట్ అయినవారిలో సర్పంచ్ ల ఫోరం జిల్లా అధ్యక్షులు మాదాపూర్ మాజీ సర్పంచ్ దాడిశెట్టి రాజేష్, సర్పంచులు అంజయ్య, భాస్కర్ రెడ్డి, సందయ్య, రాజనరుస్సు, ముత్తయ్య తదితరులు ఉన్నారు.

# అల్వాల్ సర్కిల్లో జోనల్ కమిషనర్ పర్యటన

**అల్వాల్, ఆగస్టు2 (నినాదం న్యూస్)**

అల్వాల్ సర్కిల్ పరిధిలోని మచ్చ బొల్లారం, అల్వాల్, వెంకటాపురం డివిజన్లో శుక్రవారం కూకట్పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ పర్యటించారు. సర్కిల్ అధికారులు ప్రతిపాదించిన అభివృద్ధి పనులను చేపట్టాల్సిన ప్రాంతాలను పరిశీలించారు. వాటికి అవసరమైన నిధులు మంజూరు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. రోడ్లు, బాక్స్ డ్రైనేజ్ నిర్మాణం వంటి పనులు ప్రతిపాదనలో ఉన్నాయన్నారు. జోనల్ కమిషనర్ వెంబడి సర్కిల్ ఉప కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, ఇంజనీరింగ్ అధికారులు ఉన్నారు.

# స్వచ్ఛదనం-పచ్చదనం విజయవంతం చేయండి



## - 5 నుండి 9 వరకు కొనసాగనున్న కార్యక్రమం

**వరంగల్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 02 (నినాదం న్యూస్)**

బల్దియా ప్రధాన కార్యాలయం లోని కౌన్సిల్ హాల్‌లో శుక్రవారం బల్దియా ఉన్నతాధికారులు సిబ్బంది తో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమ నిర్వహణపై ఏర్పాటు చేసిన సమావేశం లో కమీషనర్ పాల్గొని సమర్ధవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈనెల 5 నుండి 9వ తేదీ వరకు స్వచ్ఛదనం - పచ్చదనం పేరుతో ఐదు రోజులపాటు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించడానికి ప్రణాళికను ప్రకటించడం జరిగిందని, అట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి బల్దియా వ్యాప్తంగా ఉన్న 66 డివిజన్‌లకు ప్రత్యేక అధికారులను నియమించడం జరిగిందని స్థానిక డివిజన్ కార్పొరేటర్ల సహకారంతో వార్డు ఆఫీసర్లు ఆర్ పి లను సమన్వయం చేసుకుంటూ ప్రభుత్వం సూచించిన కార్యక్రమాలను విజయవంతం చేయాల్సిన అవసరం ఉందని రోజువారి కార్యక్రమం నిర్వహణను సంబంధిత ప్రత్యేక అధికారులు డాక్యుమెంట్ రూపంలో పొందుపరిచి అవసరం మేరకు ఫోటోలు తీసుకొని సిద్ధంగా ఉండాలని కార్యక్రమం విజయవంతం కోసం మెప్మాకు చెందిన ఆర్పీలు స్వయం సహాయక మహిళ సభ్యులతో విస్తృత ప్రచారం కల్పించాలని కోరారు. బల్దియా పరిధిలో ఉన్న హన్మకొండ వరంగల్ జిల్లా లో ప్రతి రోజూ ఒక ప్రాంతాన్ని ఎంపిక చేసుకొని అక్కడ పెద్ద యెత్తున కార్యక్రమాలు చేపట్టాలని కార్యక్రమం విజయవంతం చేయాల్సి ఉన్నందున 5 రోజులపాటు అధికారులు సిబ్బందికి ఎలాంటి సెలవులకు అనుమతి లేదని కమిషనర్ తెలిపారు. తొలి రోజు అయిన ఆగస్టు 5వ తేదీన కార్యక్రమం ప్రారంభం అవుతుందని అన్నారు. ఆ రోజున స్థానిక డివిజన్ కార్పొరేటర్ సహకారం తో యూత్ వార్డు కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించి, ర్యాలీ లు నిర్వహించాలన్నారు. ఇండ్లలో చెత్తను వేరు చేయడంపై దృష్టి సారించేలా చూడడం పాఠశాలల్లో పారిశుద్ధ్యం వ్యక్తిగత పరిశుభ్రత, సీజనల్ వ్యాధులు, ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే దుష్పరిణామాలపై ప్రసంగం వ్యాస రచన పోటీలు నిర్వహించడం వీధులు బహిరంగ ప్రదేశాలను శుభ్రపరచడం చెత్త వల్నరబుల్ పాయింట్స్ పై దృష్టి సారించాలన్నారు. ఏరియా వారీగా శుభ్రం చేయడం అన్ని ప్రభుత్వ సంస్థలు, పాఠశాలలు, అంగన్‌వాడీలు, హాస్టళ్లు, పిహెచ్‌సిలు, బస్టాప్‌లు మొదలైన వాటి శుభ్రత డివిజన్ లలో ఉన్న చెత్త తరలింపు వాహనాల జీ పి ఎస్ ట్రాకింగ్ పరిశీలించడం ప్లాస్టిక్ వాడకం పట్ల కలిగే అనర్థాలను ప్రజలకు అవగాహన కల్పించడం డివిజన్ లలో ఉన్న పొదలు (బుషెష్)తొలగించడం కోసం శ్రమదానం నిర్వహించడం స్లం ప్రాంతాల్లో వ్యక్తిగత మరుగుదొడ్లు లేని ఆవాసాలు గుర్తించడం చేయాలని పేర్కొన్నారు. 6 ఆగస్టు రోజున నీటి సరఫరా ఇంకుడు గుంతల ద్వారా భూగర్భ జలాలను పెంచడం డివిజన్‌లో ఉన్న అన్ని తాగునీటి వనరులను(ఈ ఎల్ ఎస్ ఆర్, జి ఎల్ ఎస్ ఆర్), శుభ్రం చేయడం క్లోరినేషన్ చేయడం నీటి సరఫరాలో భాగం గా కనీసం మూడు పాయింట్ల వద్ద క్లోరినేషన్ స్థాయిలు (పి పి ఎం స్థాయిలు) పరీక్షించడం ప్రారంభ పాయింట్ మధ్య పాయింట్లు ముగింపు పాయింట్ల వద్ద నిర్వహించడం బలహీన వర్గాలకుచెందిన కాలనీలు స్లం ప్రాంతాలను సందర్శించి, అక్కడ తాగునీటి పరిస్థితి గురించి తెలుసుకోవడం ఇంకుడు గుంతలు లేని నిర్మాణాలు భవనాలను గుర్తించి వెంటనే నిర్మించడానికి మార్గనిర్దేశం చేయాలన్నారు. డివిజన్ లో నీటి వనరులను (సరస్సులు, చెరువులు మొదలైనవి) సందర్శించాని,7 ఆగస్టు 2024 రోజున డివిజన్ లో రోడ్ల పై ఉన్న గుంతలను లో తట్టు ప్రాంతాలను గుర్తించడం డివిజన్‌లలో గల శిధిల భవనాలను తొలగించే క్రమం లో అట్టి వ్యర్థాలను గుంతల్లో వేసి పూడ్చేవిధం గా చూడడం, 8 ఆగస్టు రోజున ఆయా డివిజన్ లలో కుక్క కాటు పై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసి ఐఈసి మెటీరియల్ కరపత్రాల ద్వారా అవగాహన కలిగించాలన్నారు. కుక్కలు ఎలాంటి సందర్భాల్లో ఉద్రిక్తంగా ఉంటాయో తెలియజేయడం, వైద్య,ఆరోగ్యశాఖ వారిచే జ్వర సర్వే నిర్వహించడం దోమల నిర్మూలన కోసం ఆంటీ లార్వల్ కార్యక్రమాలతో పాటుగా నిలువ నీటి లో ఆయిల్ బాల్స్ ను వేయడం నీలో ఉన్న నీటిలో దోమ లార్వాలను తిని గంబుసియా చేపలను వదలడం దోమలను అరికట్టడానికి ఫాగింగ్ నిర్వహించాలన్నారు. 9 ఆగస్టు రోజున ప్రభుత్వ సంస్థలు, ప్రభుత్వ స్థలాలను శుభ్రపరచడం, డివిజన్‌లోని అన్ని కుటుంబాలు శుక్రవారం డ్రై డేగా పాటించి నిలువ ఉన్న నీటిని తొలగించడం, డివిజన్‌లలో గల స్క్రాప్ దుకాణాలు, టైర్ పంక్చర్ షాపులలో తనిఖీ లు నిర్వహించాలన్నారు. నిల్వ ఉన్న నీరు తొలగించి నీరు నిల్వ ఉన్న పాత్రలు బోర్లించడం, అన్ని ప్రభుత్వ సంస్థలు- పాఠశాలలు, అంగన్‌వాడీలు, హాస్టళ్లు, పిహెచ్‌సిలు, బస్టాప్‌లు మొదలైనవి, ముఖ్యంగా ఆట మైదానం, పైకప్పులను శుభ్రపరచడం. శిథిల భవనాలు, గోడల తొలగింపు రోడ్ల పక్కన కుళ్ళిపోయిన చెట్లు, కొమ్మలను తొలగించడం చేయాలని కార్యక్రమాల నిర్వహణ లోభాగం గా ముందస్తుగా అన్ని ఏర్పాటు చేసుకోవడం ద్వారా అనుకున్న స్థాయి లో విజయవంతం చేయవచ్చని ఈ సందర్భంగా కమీషనర్ తెలిపారు. ఇన్చార్జ్ అదనపు కమిషనర్ కృష్ణారెడ్డి, ఎస్సీలు ప్రవీణ్ చంద్ర, రాజయ్య, సీఎంహెచ్ ఓ డాక్టర్ రాజేష్, సిటీ ప్లానర్ శైలజ, బయాలజిస్ట్ మాధవరెడ్డి, హార్టికల్చర్ అధికారి రమేష్, డిప్యూటీ కమిషనర్ ప్రసన్న రాణి, పన్ను ల అధికారి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



# 30 ఏళ్ల సుదీర్ఘ పోరాటం నేరవేరింది

**ఏబిసిడి వర్గీకరణ పై సుప్రీం కోర్టు తీర్పుతో హర్షం వ్యక్తం చేసిన**
**రాజేంద్రనగర్ జర్నలిస్టులు,**
**డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి**
**పూలమాలలు వేసి నివాళులర్పించిన**
**రాజేంద్రనగర్ దళిత ఉపకులాల జర్నలిస్టులు,**

**రాజేంద్రనగర్ ఆగస్టు 2 ( నినాదం )**

ఎస్సీ రిజర్వేషన్లలో ఏబి సిడి లుగా వర్గీకరించుకోవచ్చని రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం అయిన సుప్రీంకోర్టు రాష్ట్రాలకు అవకాశం కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేయడంపై,హర్షం వ్యక్తం చేస్తూ మాదిగ ఉపకులాల జర్నలిస్టులందరు కలిసి రాజేంద్రనగర్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మిఠాయిలు పంచిపెట్టి సంబరాలు చేసుకున్నారు.

ఈ సందర్భంగా,సీనియర్ పాత్రికేయులు ఎ.భీమయ్య పి. వెంకటేష్ లు మాట్లాడుతూ..ఎస్సీ వర్గీకరణ చేపట్టాలని గత 30 ఏళ్లుగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు జాతీయ నాయకులు మందకృష్ణ మాదిగ నేతృత్వంలో ఎన్నో అలుపెరుగని పోరాటాలు జరిగాయన్నారు. సుప్రీంకోర్టు ఆదేశానుసారం రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఏబిసిడి వర్గీకరణ చేపట్టి 59 మాదిగ మాల ఉపకులాలకు మేలు చేకూర్చాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ప్రతి మాదిగ మాల ఉపకులాల విజయమన్నారు. సీనియర్ పాత్రికేయులు బాలసుబ్రమణ్యం, వెంకటేష్,నరసింహ, అంజి బాబు,శ్రీకాంత్, రవికుమార్,రాజు, రామకృష్ణ,తదితరులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

# సుప్రీంకోర్టు తీర్పుతో విద్యా, ఉద్యోగం, రాజకీయపరంగా షెడ్యూల్ కులాలకు లబ్ధి

**రిజర్వేషన్ కోసం మూడు దశాబ్దాల పోరాటం చేసిన మందకృష్ణ మాదిగకు శుభాకాంక్షలు**
**- బిఆర్ఎస్ నేత శాతరాజు యాదగిరి**

**కరీంనగర్, ఆగస్టు 2(నినాదం న్యూస్ )**



సుప్రీంకోర్టు ధర్మాసనం తీర్పు సామాజికంగా దళితుల ఆత్మ గౌరవాన్ని నిలబెట్టిందని బిఆర్ఎస్ మానకొండూరు నియోజకవర్గం అధికార ప్రతినిధి శాతరాజు యాదగిరి హర్షం వ్యక్తం చేసారు. శుక్రవారం రోజున ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ,సుప్రీంకోర్టు తీర్పుతో షెడ్యూల్డు కులాలు షెడ్యూల్డు తెగల ఉపకులాల వర్గీకరణ ఆమోద యోగ్యమే అని ఆయా వర్గల్లో అత్యంత వెనుక బడిన ఉప కులాల వారికి విద్యా,సామజిక పరంగా మరింత వెనుక బడిన వర్గాల్లో ఉన్నారని అన్నారు.ఆర్ధికంగా బలపడడానికి సమాజంలో మంచి గుర్తింపు పొంది వారిని అందరిలా సమానత్వం తీసుక రావడానికి ఈ చారిత్రాత్మక తీర్పుతో దళితులకు ఎస్సీ రిజర్వేషన్లలో ప్రత్యేక కోటా ఇచ్చేందుకు మార్గం సుగమైందని శాతరాజు యాదగిరి అన్నారు.విద్య, ఉద్యోగాల, రాజకీయ పరమైన రిజర్వేషన్లలలో న్యాయం జరుగుతుందని ఇది రాజ్యాంగ స్ఫూర్తికి నిలువెత్తు నిదర్శనం అని కొనియాడారు. ఎస్సీ ఎస్టీ వర్గీకరణ ఉద్యమాన్ని గౌరవించి మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు, మందకృష్ణ మాదిగల పోరాటం ఫలించిందని అన్నారు. మాజీ ముఖ్యమంత్రి కెసీఆర్,మందకృష్ణ మాదిగ కలిసి గతంలో లొ భారత ప్రధానమంత్రిని కలిసి వర్గీకరణ అంశాన్ని తెరపైకి తీసుకురావడం జరిగింది అన్నారు.ఎన్నో నిర్బంధాలు ఆటుపోట్లు తట్టుకొని కెసీఆర్,మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ప్రధాని మోడీని కలిసి వర్గీకరణ పై జరుగుతున్న అన్యాయాన్ని వివరించగా సానుకూలంగా స్పందించిన ప్రధాని ఎస్సీ,ఎస్టీ,వర్గాలలోని ఉపకులాల వారికి విద్యా ఉద్యోగాల్లో సామాజిక న్యాయం జరగాలని గత 30 ఏళ్లుగా,సాగిన సుదీర్ఘ పోరాటానికి సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుకు దక్కిన గౌరవం, న్యాయం శుభ పరిణామం ఈ వర్గీకరణ కు కృషిచేసిన చేసిన మందకృష్ణ మాదిగకు బీసీల, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల తరపున శాతరాజు యాదగిరి అభినందనలు తెలిపారు.

# మహదేవపురం నుండి యండమూరి వెళ్లే 100 పిట్ల రహదారిని పరిశీలించిన కార్పొరేటర్



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 2 (నినాదం న్యూస్)**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం డివిజన్ మహాదేవపురం నుండి యండమూడి పోయే 100 ఫీట్లు రోడ్డు సమస్యలను బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జగదీశ్వర్ రెడ్డి, ఓబీసీ మోర్చా ప్రచార కార్యదర్శి లాకోజి మురళీకృష్ణ, భాస్కర్, గణపతి, సోమేశ్వరరావు తదితర నాయకులు పాల్గొన్నారు.

# తల్లి పాల వారోత్సవాలు

**చేవెళ్ల,ఆగస్టు 02 (నినాదం న్యూస్):**

శంకర్‌పల్లి మండల పరిధి పొద్దటూర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. శుక్రవారం వైద్యులు, సిబ్బంది గర్భిణులు, బాలింతలకు తల్లి పాల ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, ఏఎన్ఎం, ఆశ వర్కర్లు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తా

## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మహమ్మద్ సాహెబ్ హుస్సేన్



**జమ్మికుంట, ఆగస్టు 2 (నినాదం న్యూస్)**

అన్ని వర్గాల ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం నుండి అమలయ్యే సంక్షేమ పథకాలను అందేలా కృషి చేస్తానని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మొహమ్మద్ సాహెబ్ హుస్సేన్ అన్నారు. శుక్రవారం ఆయన జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి పార్టీ నాయకులకు అభిమానులకు కార్యకర్తలకు మండల కేంద్ర వాసులకు పంపిణీ చేశారు మూడు దశాబ్దాల కాలం నుండి కాంగ్రెస్ పార్టీలో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి తనవంతుగా పోరాటం చేయడం ఎంతో సంతృప్తిని కలిగించిందని అలాగే ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడంలో ముందుండి పోరాడుతానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చిన్నాల ఐలయ్య యాదవ్ నాయకులు పత్తి సమ్మిరెడ్డి ఈదునూరి పైడి కుమార్ మాదాడి చొక్కరావు, రాచపల్లి సంపత్, ఎండి యాసీన్ ,ఎండి సుభాని ఎండి అజ్జు ఎండి రషీద్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ యువజన సంఘం నియోజకవర్గ అధ్యక్షుడిగా కట్లకుంట్ల అనిల్

**తుంగతుర్తి,ఆగస్టు2(నినాదం న్యూస్):**

తెలంగాణ యువజన సంఘం తుంగతుర్తి నియోజకవర్గ అధ్యక్షులుగా శాలిగౌరారం మండలంలోని ఊట్కూరు గ్రామానికి చెందిన కట్లకుంట్ల అనిల్ నియమితుల య్యారు. ఈ మేరకు జిల్లా అధ్యక్షుడు పోరెళ్ల విప్లవ్ కుమార్ శు క్రవారం రోజున నియోజకవర్గ అధ్యక్షుడిగా కట్లకుంట్ల అనిల్‌కు నియామక పత్రం అందచేశారు. ఈ సందర్భంగా అనిల్ మాట్లాడుతూ నియోజకవర్గం వ్యాప్తంగా తెలంగాణ యువజన సంఘం నిర్వహించే కార్యక్రమాలకు తన వంతుగా సహాయ సహకా రాలు అందిస్తూ బాధ్యతలు నిర్వహిస్తానని అన్నారు.నన్ను నమ్మి నియోజకవర్గ అధ్యక్షుడిగా నియమించినందుకు జిల్లా రాష్ట్ర అధ్యక్షులు పోర్ల విప్లవ్ కుమార్,ఆనంతుల మధు లకు ధన్యవాదములు తెలియజేశారు.

# కరాటే ప్రభాకర్‌కు సెంట్రల్ విజిలెన్స్ కమిషనర్ కమిటీ మెంబరు గా ఎన్నిక

**వరంగల్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 02 (నినాదం న్యూస్)**

గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ కార్పొరేషన్ పరిధిలోని వరంగల్ తూర్పు నియోజకవర్గం వరంగల్ తూర్పు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కరాటే ప్రభాకర్‌కి సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ కమిటీ మెంబర్‌గా ఎన్నికైన సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి ని మర్యాదపూర్వకంగా కలిసిన కరాటే ప్రభాకర్.ఈ సందర్భంగా ఆయనను మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ అభినందించారు.



# ప్రతి ఇంటా చెట్ల మొక్కలు నాటి సంరక్షించాలి

## కార్పొరేటర్ మరుపల్ల రవి



**వరంగల్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 02 (నినాదం న్యూస్)**

గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ కార్పొరేషన్ పరిధిలోని వరంగల్ 40వ డివిజన్ కరిమబాదులో ప్రతి ఇంట చెట్ల మొక్కలు నాటి సంరక్షించినట్లయితే పర్యావరణ పరిరక్షణతో పాటు అనేక లాభాలు చేకూరుతాయని 40 వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి అన్నారు.

శుక్రవారం మహానగర పాలక సంస్థ ఆధ్వర్యంలో వచ్చిన పండ్ల మొక్కలు, పూల మొక్కలను ప్రజలకు ఇచ్చి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెట్లు ఉన్నచోట్ల వాతావరణ కాలుష్యాన్ని నివారించవచ్చని, మన ఇంటి పరిసరాలలో విరివి గా పండ్ల, పూలు మొక్కలను నాటి సంరక్షించినచో మన ఇంటి అవసరాలతో పాటు, పండ్లను విక్రయించుకోవచ్చని, దానివల్ల మనకు ఆర్థిక వనరులు సమకూరుతాయని ఆయన అన్నారు.

నేటి రోజులలో అడవులు అంతరించిపోవడం వలననే మనకు వర్షాలు తగ్గి అడవులలో ఉండవలసిన కోతులు ఇతర జీవరాసులు గ్రామాల్లోకి, పట్టణాల్లోకి వచ్చి ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మరుపల్ల భాగ్యలక్ష్మి, మరుపల్ల గౌతమ్, ఉల్లి కవిత, ముత్తినేని రజిత, అన్నదమయంతి, సబియా బేగం, ఎలేంద్ర, భద్రమ్మ, కవిత, సామ్రాజ్యం, గబ్బెట సౌందర్య, గౌడ రామ్, అన్న రాజు, సురేష్, జవాన్ ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

# భార్య రావడం లేదని భర్త ఆత్మహత్య



**భీమదేవరపల్లి ఆగస్టు 2 (నినాదం న్యూస్)**

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని మల్లారం గ్రామంలో భార్య పుట్టింటి నుండి రావడంలేదని భర్త ఆత్మహత్య చేసుకున్న ఘటన చోటుచేసుకుంది. అనుమానంతో భర్త దండం రాజు(27) గురువారం రాత్రి ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు ముల్కనూర్ ఎస్సై నంద్రు సాయిబాబు తెలిపారు. రాజుకు 8 ఏళ్ల క్రితం రవళి తో వివాహం జరిగింది. వీరికి ఇద్దరు కూతుళ్ళు ఉన్నారు. భార్య రవళి పై అనుమానంతో భర్త రాజు తాగుడుకు బానిస అయ్యాడు. ఈ క్రమంలో రవళి ఇటీవల చిట్టి కట్టేందుకు కొత్తకొండకు వెళ్ళగా రవళిని అనుమానించిన భర్త రాజు ఆమెను కొట్టాడు. దీంతో ఈనెల 25 వ తేదీన రవళి తన పిల్లలను తీసుకొని పుట్టింటికి వెళ్ళిపోయింది. పలుమార్లు ఇంటికి రావాలని పదేపదే అతని భార్య రవళికి ఫోన్ చేసిన పట్టించుకోలేదు. దీంతో తీవ్ర నిరాశకు లోనైనా దండం రాజు గురువారం రాత్రి ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుని తల్లి లింగవ్వ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సాయిబాబు తెలిపారు.

# అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి

## శ్రీ పెద్దమ్మ తల్లి బోనాల వేడుకల్లో పాల్గొన్న కార్పొరేటర్ రావుల శేషగిరి



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 2 (నినాదం న్యూస్)**

శ్రీ పెద్దమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని బిజెపి నేత గాదుల రామారావు డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి అమ్మవారిని వేడుకున్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్‌కు చెందిన దుర్గయ్య ఆధ్వర్యంలో దేవేందర్ నగర్ డబుల్ బెడ్ రూమ్ ప్రాంగణంలో ఆషాడ మాసం బోనాలు పండుగ సందర్భంగా శ్రీ పెద్దమ్మ తల్లి అమ్మవారి ఆలయం వద్ద బోనాల వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు కార్పోరేటర్ రావుల శేషగిరి ముఖ్య అతిథులుగా హాజరై అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ వర్మ, దాము, మురళీకృష్ణ, దూలప్ప, మధు, టీవీ శ్రీను, లక్ష్మణ్, శీను, సుదర్శన్, బసవరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# మెదడువాపు నివారణకు టీకాలు



**చేవెళ్ల,ఆగస్టు 02 (నినాదం న్యూస్):**

ప్రతి ఒక్కరూ విద్యార్థులకు మెదడువాపు వ్యాధి నివారణకు టీకా వేయించాలని శంకర్‌పల్లి ప్రభుత్వ ఆస్పత్రి వైద్యురాలు డాక్టర్ సుష్మ అన్నారు. శుక్రవారం శంకర్‌పల్లి ప్రాథమిక, జడ్పీ స్కూల్‌లలో విద్యార్థులకు మెదడువాపు వ్యాధి నిర్మూలన టీకా వ్యాక్సిన్ వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థులు వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాలను శుభ్రంగా ఉంచుకొని ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం పద్మలత, ఎస్ఎంసీ చైర్మన్ లక్ష్మి, పంచాయతీ బిల్ కలెక్టర్ ల్యాగల మల్లేశం ముదిరాజ్. ఆశ వర్కర్లు పద్మ, మహేశ్వరి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ బరిలో బొల్లంపల్లి రాజు

**భీమదేవరపల్లి ఆగస్టు.02 (నినాదం న్యూస్)**



యూత్ కాంగ్రెస్ ఎన్నికల బరిలో అసెంబ్లీ అధ్యక్షుడిగా భీమదేవరపల్లి మండలంలోని గట్ల నర్సింగాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ యువజన నాయకుడు బొల్లంపల్లి రాజు బరిలో నిలిచి పోటీ చేస్తున్నారు. ఈనెల 5 నుండి సెప్టెంబర్ 5 వరకు ఆన్లైన్ పద్ధతిలో ఎన్నికలు జరగనున్నాయి. హుస్నాబాద్ నియోజవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా బొల్లంపల్లి రాజు పోటీ చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీలో అత్యంత ప్రాధాన్యత గల యువజన కాంగ్రెస్ విభాగం ఎన్నికలతో యువజన కాంగ్రెస్ కార్యకర్తల్లో నూతన ఉత్సాహం రెట్టింపు అవుతుంది. నిత్యం ప్రజా సమస్యల పక్షాన పోరాటాలు చేస్తూ, మండలంలో బహుముఖ కార్యక్రమాలు నిర్వహిస్తున్న బొల్లంపల్లి రాజు మాట్లాడుతూ యువత సమస్యలపై నిరంతరం పనిచేస్తానని తనని యువజన కాంగ్రెస్ హుస్నాబాద్ నియోజకవర్గ అధ్యక్షులుగా గెలిపించాలని కోరారు. ఆన్లైన్ పద్ధతిలో జరిగే ఓటింగ్ ప్రక్రియలో కాంగ్రెస్ పార్టీ యువజన సభ్యులందరూ తప్పకుండా పాల్గొనాలని పిలుపునిచ్చారు.